ఆంధ్రజ్యోతి
andhrajyothy.com సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 38.0, కనిష్ఠం 22.2



నిజామాబాద్
జిల్లా వార్తలు
5
మంగళవారం 10 జూన్ 2025

బాలికల కళాశాలకు హాస్టల్ వసతి కల్పించాలి

నిజామాబాద్ అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కోటగల్లిలోగల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు హాస్టల్ వసతి కల్పించాలని పలువురు విద్యార్థులు కోరిన మేరకు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ మీడియం, ఒకేషనల్ గ్రూపులలో మొదటి, రెండో సంవత్సరాలలో 1200 మందికి పైగా విద్యార్థులు అడ్మిషన్లు పొందుతున్నారని తెలిపారు. విద్యార్థినుల ఇబ్బంది దృష్ట్యా కళాశాల పక్కనే ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్‌లో వసతి కల్పించాలని వినతి ప్రతంలో కలెక్టర్‌ను కోరారు.



అమిత్‌షాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీ, పసుపు బోర్డు చైర్మన్

పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవానికి రావాలి

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఆహ్వానించిన ఎంపీ అర్వింద్, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి
- ఈ నెలాఖరున జిల్లాకు రానున్న కేంద్ర హోంమంత్రి

నిజామాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఎంపీ అర్వింద్, పసుపు బోర్డు చైర్మన్ పల్లెగంగారెడ్డి సోమవారం కలిశారు. నిజామాబాద్‌లోని పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవానికి రావాలని ఆయనను ఆహ్వానించారు. కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డును ప్రకటించడంతో పాటు కార్యాలయాన్ని నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేసింది. కార్యదర్శితో పాటు చైర్మన్‌ను నియమించింది. కార్యకలాపాలు కూడా నిజామాబాద్ కేంద్రంగానే కొనసాగుతున్నాయి. కొత్త కార్యాలయం ఏర్పాటు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే కార్యాలయాన్ని పసుపు బోర్డు కోసం కేటాయించడంతో ఈ నెలాఖరున ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు కార్యాలయ ప్రారంభోత్సవానికి రావాలని ఎంపీ అర్వింద్, పసుపు బోర్డు చైర్మన్ పల్లెగంగారెడ్డి కేంద్ర హోంమంత్రిని కలవడంతో ఈ నెలాఖరున వచ్చేందుకు ఒప్పుకున్నట్లు వారు తెలిపారు. ఈనెల 28 నుంచి 30 తేదీల్లో ఏదో ఒకరోజు ఆయన నిజామాబాద్‌కు రానున్నారు. పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభంతో పాటు ఇతర కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంది. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పసుపు బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు అవసరమైన సేవలను పసుపు బోర్డు ద్వారా అందించనున్నారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో పసుపు కర్మాగారాలను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించగా అమిత్‌షా బోర్డు రావడానికి కృషి చేశారని ఎంపీ అర్వింద్, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి తెలిపారు. ఈ నెలాఖరున పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం ఉంటుందని వారు తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం కాగానే పూర్తిస్థాయిలో కార్యక్రమాలు జిల్లా నుంచే కొనసాగనున్నాయి. వాణిజ్య శాఖ కింద ఉన్న పసుపు బోర్డు

మిగతా 8వ పేజీలో...



ఇంటర్ కాలేజీల ఇష్టారాజ్యం!

- జిల్లాలో నిబంధనలు పాటించని ప్రైవేటు కళాశాలలు
- గుర్తింపు లేకుండానే విద్యార్థుల అడ్మిషన్లు
- అనుమతులు లేకుండానే నూతన కళాశాలల ఏర్పాటు
- పట్టించుకోని ఇంటర్మీడియెట్ అధికారులు


నిజామాబాద్ అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అనుమతులు లేకుండా, ఇంటర్ బోర్డు గుర్తింపు లేకుండా కళాశాలలు అడ్మిషన్లు నిర్వహిస్తున్నా అధికారులు మాత్రం అటువైపు చూడటం లేదు. ముఖ్యంగా ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఇష్టారాజ్యంగా అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నా పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. తమకు అనుమతులు వచ్చేశాయని చెబుతూ కొన్ని కళాశాలలు ఇంకా అనుమతులు రాకముందే అడ్మిషన్లను నిర్వహిస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. మరో వారం రోజుల్లో ఇంటర్మీడియెట్ కళాశాలల తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో కళాశాలలు ఇంటర్మీడియెట్ బోర్డు నుంచి అనుమతులు తీసుకోవాల్సిన ఉంటుంది. కానీ అదేమి పట్టనట్లు కొన్ని కళాశాలలు ఇప్పటికే తమ కళాశాలకు అనుమతులు వచ్చేశాయంటూ బోర్డులు పెట్టేసి అడ్మిషన్లు తీసుకుంటున్నప్పటికీ ఇంటర్మీడియెట్ విద్యాశాఖకు మాత్రం ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. ఇప్పటికే బోర్డుకు సంబంధించిన అనుమతి పత్రాలు, సీట్ల వివరాలను ఇంటర్మీడియెట్ వెబ్‌సైట్‌లో ఉంచాల్సి ఉండగా కొన్ని కళాశాలలు ఇంకా ఎలాంటి అనుమతులు పొందకుండానే ఇంటర్మీడియెట్ విద్యాశాఖకు సమాచారం ఇవ్వకుండానే అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహిస్తున్నారు. నగరంలోని ఖిల్లారోడ్‌లోగల ఓ కళాశాల అద్దె భవనంలో కొనసాగుతుండగా ఆ భవనానికి సంబంధించిన యజమాని ఆ కళాశాలతో అద్దె ఒప్పందం రద్దు అయిందని ఆ కళాశాలకు గుర్తింపు ఇవ్వవద్దని లేఖ రాసినప్పటికీ ఆ కళాశాల ఇప్పటికే 200లకు పైగా అడ్మిషన్లు చేసినట్లు తెలుస్తోంది. కరీంనగర్‌కు చెందిన ఓ కార్పొరేట్ కళాశాల నగరంలోని సుభాష్‌నగర్‌లో ఇదివరకు డిగ్రీ కళాశాల ఉన్న భవనంలో నూతన కళాశాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది. కానీ సదరు కళాశాల ఇప్పటికీ కళాశాల ఏర్పాటుపై ఇంటర్మీడియెట్ విద్యాశాఖకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఇలా జిల్లాలో ఎన్నో ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఇంటర్మీడియెట్ బోర్డు నుంచి ఎలాంటి అనుమతులు లేకున్నా యథేచ్ఛగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

అఫిలియేషన్ లేకున్నా నిర్వహణ..

జిల్లాలో 122 జూనియర్ కళాశాలలు ఉండగా 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మరో 15కు పైగా కేజీబీవీలు, గురుకుల కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో 15వేలకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. 5 ఒకేషనల్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 2వేలకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. ప్రతీ కళాశాల ఇంటర్మీడియెట్ బోర్డు నిబంధనలకు ప్రకారం అన్ని ధ్రువపత్రాలతో దరఖాస్తులు చేయాల్సి ఉంటుంది. ప్రతీ కళాశాల అఫిలియేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. సరైన లోకేషన్ లేదని రాష్ట్ర వ్యాప్తంగా అనేక కళాశాలల అఫిలియేషన్‌ను ఇంటర్మీడియెట్ బోర్డు పెండింగ్‌లో పెట్టింది. ప్రతీ సంవత్సరం కళాశాలలు అఫిలియేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ సరైన ధ్రువపత్రాలు సమర్పించకపోవడంతో బోర్డు అఫిలియేషన్ తిరస్కరిస్తుంది. అయినప్పటికీ ప్రైవేటు జూనియర్ కళాశాలలు మాత్రం అఫిలియేషన్ లేకున్నా కళాశాలలను నిర్వహిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో అధికారులు అఫిలియేషన్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నా జిల్లాస్థాయి అధికారులు మాత్రం ప్రైవేటు కళాశాలల విషయంలో చర్యలకు వెనకాడుతున్నారు.

ఫైర్ సేఫ్టీ లేకున్నా కళాశాలల నిర్వహణ..

బహుళ అంతస్తుల భవనాలలో నడిచే కళాశాలల్లో విద్యార్థులకు ప్రమాదం ఉంటుందని అగ్నిమాపక శాఖ 2020లోనే ఆదేశాలు ఇచ్చింది. ఇలాంటి భవనాలలో కళాశాలలు నిర్వహిస్తున్న వారు అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌వోసీ తీసుకోవాలని ప్రభుత్వం జీవో ఇచ్చింది. 6 నుంచి 15 మీటర్ల ఎత్తు ఉన్న కళాశాలల్లో అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయాలని వాటికి అధికారులు అనుమతులు ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కానీ కొన్నిచోట్ల 15 మీటర్లకంటే ఎక్కువగా ఎత్తున్న భవనాల్లో కళాశాలలు నిర్వహిస్తున్నారు. గత రెండేళ్లుగా అగ్నిమాపక శాఖ సైతం ఎలాంటి ఎన్‌వోసీలు ఇవ్వడం లేదు. అయినప్పటికీ కళాశాలలు అడ్మిషన్లు చేసుకుంటూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అఫిలియేషన్ విషయంలో కూడా అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ తప్పక సమర్పించాల్సి ఉంటుంది. కానీ జిల్లాలోని ప్రైవేటు కళాశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎక్కడ కూడా నిబంధనలను పాటించడం లేదు. అనుమతులు లేకుండా కళాశాలలను ఏర్పాటు చేసుకుంటూ అనుమతులు రాని పక్షంలో విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారు. గత ఏడాది ఏర్పాటైన కార్పొరేట్ కళాశాలలు సైతం ఎలాంటి అనుమతులు పొందకుండానే కళాశాలలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో విద్యార్థి సంఘాలు జిల్లా ఇంటర్మీడియెట్ బోర్డు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు మాత్రం కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.



కమ్మర్‌పల్లిలో కురుస్తున్న వర్షం



ఒంటిప్ప తండా వద్ద పడిపోయిన చెట్టు



డొంకేశ్వర్‌లో విరిగిన విద్యుత్ స్తంభం

జిల్లాలో గాలి వాన బీభత్సం

- పలు చోట్ల నేలకొరిగిన చెట్లు, కరెంట్ స్తంభాలు
- పలుప్రాంతాల్లో నిలిచిన రాకపోకలు
- జిల్లా అంతటా నిలిచిన కరెంట్ సరఫరా
- అంధకారంలో జిల్లా



నందిపేటలోని ఆర్మూర్ బైపాస్ రోడ్డులో అడ్డంగా పడిన చెట్టు

నిజామాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో గాలివాన బీభత్సం సృష్టించింది. సోమవారం రాత్రి ప్రారంభమైన భారీ గాల్పులతో జిల్లాలో పలు ప్రాంతాల్లో చెట్లు విరిగిపోయాయి. కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. భారీ చెట్లు రోడ్లపై పడడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వర్షంతో పాటు గాలులు వీచడం వల్ల జిల్లా అంతటా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఒకేసారి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో జిల్లాలో రాత్రివేళ ఇబ్బందులు ఎదురయ్యాయి. నిజామాబాద్ నగరంతో పాటు పలు మండలాల పరిధిలో వందలాది చెట్లు నేలకొరిగాయి. భారీగా గాలులు వీచడంతో రోడ్లవెంట ఉన్న భారీ వృక్షాలు నేలకొరగడం వల్ల పలు ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలోని నవీపేట, నందిపేట, కమ్మర్‌పల్లి, ఆర్మూర్, మాక్లూర్ మండలాల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులపై వాహనాల రాకపోకలకు రాత్రివేళలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఒకేసారి గాలులతోపాటు వర్షం పడడంతో పలుచోట్ల కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. దీంతో కరెంటు సరఫరా నిలిచిపోయింది. కొన్ని గ్రామాల పరిధి లో విద్యుత్ తీగలు కూడా భారీ వర్షానికి తెగిపడ్డాయి. డొంకేశ్వర్ మండలం పరిధిలో ఈదురు గాలులకు కరెంట్ స్తంభాలు నెలకొరగడంతోపాటు వెర్లు తెగిపడడంతో విద్యుత్ అధికారులు అప్రమత్తమయ్యారు. నిజామాబాద్ నగరంలోని కోటగల్లి, నాందేవ్‌వాడ, గంగస్థాన్ ఫేస్-2 లో పోల్‌లు విరిగిపడడంతో పాటు కరెంట్ తీగలు తెగిపడ్డాయి. నగరం పరిధిలోని పలు డివిజన్‌లో చెట్లు విరిగిపడడంతో అధికారులు పనులు చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో సబ్ స్టేషన్‌ల వారీగా పనులను ట్రాన్స్‌కో అధికారులు చేపట్టారు. రాత్రి సమయం కావడం, వర్షం పడుతుండడంతో పనులు చేపట్టడం కూడా ఇబ్బంది ఏర్పడింది. సబ్ స్టేషన్‌ల వారీగా పనులు చేపట్టి విద్యుత్ పునరుద్ధరణకు ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గంటపాటు గాలులతో కూడిన వర్షం పడడం వల్ల భారీ నష్టం జరిగింది. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో పలు దుకాణాలకు సంబంధించిన రేకులు గాలులకు ఎగిరిపడ్డాయి. ఒకే సారి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో అధికారులు సహాయ చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆయా మండలాల పరిధిలో రోడ్లపైన పడిన చెట్లను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా గ్రామాల పరిధిలో కరెంట్ పునరుద్ధరణకు సమయం పడుతుందని ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్ తెలిపారు.

సిరికొండ: మండలంలో సోమవారం ఉదయం ఉరుములు మెరుపులతో కూడిన బలమైన ఈదురు గాలులకు కామారెడ్డి-భీమ్‌గల్ రోడ్డుపై రెండు చెట్లు నేలకూలాయి. దీంతో మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచిపోయాయి.

(మిగతా 8వ పేజీలో...)



న్యావనంది వద్ద రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్టు



నందిపేట మండలంలో..

డిచ్‌పల్లి సీఐగా కడారి వినోద్ రెడ్డి

నిజామాబాద్ అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మల్టీ జోన్-1 పరిధిలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. లూప్ లైన్‌లో ఉన్న కొందరికి పోస్టింగ్‌లు ఇవ్వగా.. కీలక పోస్టింగ్‌లో ఉన్న వారిని ఆయా బాధ్యతల నుంచి తప్పించారు. అలాగే ట్రాన్స్‌కోలో ఉన్న కడారి వినోద్ రెడ్డి డిచ్‌పల్లి సీఐగా.. అక్కడ పని చేస్తున్న కొంక మల్లేష్‌ను ఐజీ కార్యాలయానికి ఉన్నతాధికారులు అటాచ్ చేశారు. బదిలీ అయిన వారు సత్వరమే తమ తమ నూతన పోస్టులలో రిపోర్ట్ చేయాలని ఐజీ ఆదేశించారు.

వేములవాడ ఆలయ కోడెలను పట్టించుకోని ప్రభుత్వం

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

ఇందల్వాయి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు చనిపోతు న్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మండలంలోని రామాలయాన్ని సోమ వారం దర్శించుకున్న ఆమె విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. రాజన్న ఆలయానికి సంబంధించిన కోడెల మరణాలను ఆపడానికి ప్రభుత్వ పరంగా చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ ప్రాంతంలోని భక్తులు ఎన్నో నమ్మకాలతో రాజన్న ఆలయానికి వస్తారని, ఆ నమ్మకంతోనే భక్తులు కోడెలను దేవాలయానికి అప్పచెబుతున్నారని అన్నారు. ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందల్వాయి రామాలయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలోని ఆలయాల కోసం కేసీఆర్ హయాంలో 2వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశారని అన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్.. ఏ ఒక్కటి అమలు చేయడం లేదన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇచ్చేంతవరకూ పోరాటం చేస్తామ న్నారు. కల్యాణలక్ష్మిలో భాగంగా వెంటనే తులం బంగారం కూడా ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి సీతక్క



వీసీలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్,

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

- ఈ నెల 12న పండగ వాతావరణంలో పాఠశాలల పునఃప్రారంభం
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- వీసీలో కలెక్టర్లతో సమీక్ష

నిజామాబాద్ అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మహిళా సమాఖ్య కార్యకలాపాల నిర్వాహణ కోసం ఆయా జిల్లాలలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన చేపట్టి నవంబరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి మంత్రి సీతక్క సూచించారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావుతో కలిసి ఆమె బడిబాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించిన గడువులోగా మహిళా శక్తి భవనాల నిర్మాణం పనులను పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టి ఇచ్చే బాధ్యతను మహిళా సంఘాలు సమర్థవంతంగా నిర్వహించాయని, ఇప్పటికే 90 శాతం వరకు 12లక్షల 83వేలకు పైగా యూనిఫామ్‌లు

మిగతా 8వ పేజీలో...



హైదరాబాద్‌లో మహేష్‌కుమార్‌గౌడ్ నివాసం వద్ద బోధన్ నేతలు

కాంగ్రెస్ నేతల రాజీనామాల పర్వం!

- రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి దక్కని చోటు
- తీవ్ర అసంతృప్తిలో బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు
- పార్టీ నియోజకవర్గ నేతల రాజీనామా లేఖలు
- లేఖలతో మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసేందుకు హైదరాబాద్‌కు వెళ్లిన నేతలు
- జిల్లాలో పార్టీని కాపాడేందుకు సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని వినతి

నిజామాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలోని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డికి క్యాబినెట్‌లో చోటు దక్కకపోవడంతో నియోజకవర్గ నేతలు రాజీనామాల పర్వానికి తెరలేపారు. పార్టీలో ఏళ్ల తరబడి ఉండి సేవలందించిన వారికి అవకాశం ఇవ్వకపోవడంతో నేతలు రాజీనామాలకు సిద్ధపడ్డారు. రాజీనామా లేఖలతో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసేందుకు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో మాట్లాడారు. వాట్సాప్‌లో వివరాలను పంపించారు. వచ్చే క్యాబినెట్‌లోనైనా ఉమ్మడి జిల్లా నుంచి సుదర్శన్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీకి పనిచేసిన వారికి అవకాశం ఇవ్వకుంటే స్థానిక సంస్థలతో పాటు ఇతర ఎన్నికల్లో ఆ ప్రభావం ఉంటుందని తెలిపారు. కొత్తగా వచ్చిన వారికి అవకాశం ఇస్తూ పార్టీ కోసం పనిచేసిన వారికి ఇవ్వకపోవడం వల్ల నష్టం జరుగుతుందని వారు ఆరోపించారు. ఉమ్మడి జిల్లాకు తగిన గుర్తింపు ఇవ్వకుంటే పార్టీ భవిష్యత్తు కూడా అంధకారంగా మారుతుందని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని మండల,

మిగతా 8వ పేజీలో...

ఉప కాలువను పరిశీలించిన ఇరిగేషన్ అధికారి



ఉప కాలువను పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఏఈఈ శ్రీధర్

నవీపేట,జూన్9(ఆంధ్రజ్యోతి): మండలంలోని కమలాపూర్, నాడాపూర్ గ్రామాల మధ్యన ఉన్న డీ50/4/10 ఉప కాలువను సోమవారం ఇరిగేషన్ ఏఈ శ్రీధర్ పరిశీలించారు. ఇటీవల కమలాపూర్‌కు చెందిన ఓ వ్యక్తి ఉప కాలువ గట్టును కబ్జా చేయడంతో అవతల వైపు పొలాలకు వెళ్లకుండా మార్గాన్ని మూసి వేశాడని పలువురు రైతులు పేర్కొన్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయగా ఇటీవల ఇరిగేషన్ ఈఈ బలరాం ఉప కాలువను పరిశీలించగా సోమవారం ఏఈ శ్రీధర్ పరిశీలించారు. ఉప కాలువ గట్టును తమ సొంత ఖర్చుతో చదును చేసుకుని బాగు చేసుకోగా సంబంధిత వ్యక్తి జేసీబీ సహాయంతో కూల్చి వేశాడని రైతులు ఆరోపించారు. ఈ విషయంపై ఏఈ శ్రీధర్ మాట్లాడుతూ ఉప కాలువ గట్టు ధ్వంసం చేసి కబ్జా చేసిన వ్యక్తిపై సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కొత్తపల్లిలో చెక్కులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముప్కాల్ , జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని పలు గ్రామాలలో సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. వేంపల్లి, కొత్తపల్లి, ముప్కాల్ గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌ఖేత్ అధ్యక్షుడు బద్దం సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద రవి, లక్ష్మణ్, రాజారెడ్డి, నర్సారెడ్డి, దినేష్‌యాదవ్,మహేష్‌యాదవ్, తేలు గోపి, ఎట్టం శ్రీనివాస్,ఏలేటి విజయ్, రవి, గంగాధర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: అనారోగ్యానికి గురై ఆదుకోవాలని దరఖాస్తు చేసుకున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి అందజేశారు. సిరికొండ మండలం రామడుగు గ్రామానికి చెందిన కుందేళ్ల సాయిలు, నక్కా రాజేశ్వర్,కుందేళ్ల నర్సయ్య ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మంజూరు చేయించారని రవి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాకారం సంతోష్, బండారి నరేష్ , శశికిరణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నక్కా రాజేందర్,కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి,రాజేశ్వర్,నరేష్,సాయిలు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్సీ కవిత పరామర్శ

జక్రాన్‌పల్లి , జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ కుంచాల విమల రాజు తల్లి కుంచాల సాయమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం కుంచాల విమల రాజును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. అనంతరం కుంచాల రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్సీ వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు భోజన్న, నాయకులు మైదం రాజన్న, అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను పరిశీలించిన ఆర్డీవో



నాడాపూర్‌లో రెవెన్యూ సదస్సును పరిశీలిస్తున్న నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్



మంథనిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారులు



అమీర్‌నగర్‌లో దరఖాస్తులను పరిశీస్తున్న ఆర్మూర్ ఆర్డీవో రాజగౌడ్

నవీపేట,జూన్9(ఆంధ్రజ్యోతి): మండలంలోని మహంతం, నాడాపూర్‌లలో సోమవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. సంబంధిత రెవెన్యూ సదస్సులను సోమవారం నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్ పరిశీలించారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్ తదితరులున్నారు.

ఆర్మూర్‌రూరల్:మండలంలోని మంథని,కొటార్మూర్ గ్రామా లలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ రైతులు తమభూముల సమస్య లను పరిష్కరిం చుకునేందుకు ఇది మంచి అవకాశమని అందరు సద్వినియోగం చేసుకోవా లని కోరారు.మంథనిలో 24 దరఖాస్తులు, కొటార్మూర్‌లో 21 దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈసదస్సుకు రైతులు హాజరై తమ భూముల సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ సదస్సులో దరఖాస్తులు చేసుకున్నారు.రైతుల నుంచి దరఖాస్తులను తహసీల్దార్ కిరణ్మయి తీసుకున్నారు. అనంతరం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్ఐ,తహసీల్దార్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మోపాల్:ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ చట్టాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మోపాల్ తహశీల్దార్ రామేశ్వర్ కోరారు. రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అధికారులకు దరఖాస్తుల రూపంలో ఇవ్వాలని కోరారు. కార్యాలయాల చుట్టూ రైతులు వివిధ సమస్యలతో తిరుగుతున్నారని ఇకనుండి రైతులు సమర్పించిన దరఖాస్తులతోనే వారి సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఇప్పటికే భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని తెలిపారు. మోపాల్ మండల కేంద్రంలో సోమవారం భూభారతి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని యానంపల్లి, రాంపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు సోమవారం జరిగాయి. యానంపల్లిలో తహసీల్దార్ సతీశ్‌రెడ్డి , ఆర్ఐ సంతోశ్ లు రైతుల నుంచి దరఖాస్తులు స్వయంగా స్వీకరించారు. రాంపూర్ లో డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ , మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రభు లు దరఖాస్తు పత్రాలు స్వీకరించారు. ఏవైన దరఖాస్తులు ఇచ్చే సమయంలో అందుబాటులో రైతులు లేకుంటే తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని తహసీల్దార్ సతీశ్‌రెడ్డి కోరారు.

కోటగిరి: భూభారతి చట్టంతో రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కోటగిరి ఉమ్మడి మండలాల తహసీల్దార్ గంగాధర్ పేర్కొన్నారు. కోటగిరి ఉమ్మడి మండలంలోని సుద్దులం, కొల్లూర్ గ్రామాలలో సోమవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కొల్లూర్ గ్రామంలో 13దరఖాస్తులుగా రాగా సుద్దులం 5దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్లు అజీజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: రైతులు ఎదుర్కొంటున్న భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి రైతులను భూ సమస్యల నుండి విముక్తి కలిగించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని అందులో భాగంగా సోమవారం ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగిందని, భూ సమస్యలు ఉన్న వారు రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి పేర్కొన్నారు. జైతాపూర్ గ్రామంలో సుమారు 118 పైగా వివిధ రకాల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పట్టాపాస్ బుక్కుల్లో ఉన్న భూమికి, సాగులో ఉన్న భూమికి తేడా ఉండడంతో పాటు పాస్ బుక్‌లో సర్వే నెంబర్లు, పేర్ల నమోదులో తప్పులు దొర్లినట్లు పలువురు ఫిర్యాదు చేశారన్నారు. అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి భూ సమస్యను పరిష్కరిస్తామని ఎడపల్లి తహసీల్దార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్లు అనూష, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బ్రాహ్మణ్‌పల్లి రైతులు తదితరులున్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ , జాన్కం పేట్ గ్రామాలలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్, డిటి శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆయా గ్రామాలలో భూమికి సంబంధించిన దరఖాస్తులు అధికారులకు ఇవ్వడానికి రైతులు భారులు తీరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్, డిటి శ్రీకాంత్‌లు మాట్లాడుతూ తమ భూములకు సంబంధించి ఏ సమస్యలున్న దరఖాస్తులు చేసుకోవచ్చని ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తర్వాత ఉన్నతాధికారులకు నివేదిస్తు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అప్పటి వరకు సమన్వయం పాటించాలని సూచించారు. జాన్కంపేట్‌లో భూమికి సంబంధించిన సమస్యల దరఖాస్తులు 27, పచ్చల నడ్కుడలో 15 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపాల్, రెవెన్యూ సిబ్బంది మహేష్, ప్రజ్ఞ, శేఖర్, అలేఖ్య, శ్రీనివాస్, ఉమ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: రైతులు ఎదుర్కొంటున్న తమ భూములకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించుకునే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టంలో భాగంగా గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాదని రైతులు ఈసదస్సులను సద్వినియోగం చేసుకుంటూ తమ భూములకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించుకోవాలని ఆర్మూర్ ఆర్డీవో రాజగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని అమీర్‌నగర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించగా సదస్సుకు ఆర్మూర్ ఆర్డీవో రాజగౌడ్ హాజరయ్యారు. సందర్భంగా అక్కడికి వచ్చిన రైతులను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా అమీర్‌నగర్‌లో సాయంత్ర 4 గంటలవరకు సుమారు 139 దరకాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు, ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్, కోనాసమందర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఆకుల రాజన్న, గ్రామ కాంగ్రెస్ అధ్య క్షుడు పుప్పాల నర్సయ్య, నాయకులు గంగారెడ్డి భూమన్న,శరత్, ఏఆర్ఐ ప్రదీప్,గ్రామ రెవెన్యూ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

సిద్దుల గుట్టపై ప్రత్యేక పూజలు

పెర్కిట్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం నవనాథ సిద్దుల గుట్టపై సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు శివాలయంలో పంచామృతాలతో, బిల్వ పత్రాలతో అభిషేకం చేశారు. రామాలయం, దుర్గామాత, దత్తాత్రయ, అయ్యప్ప, ఎల్లమ్మతల్లి, ఏకశిలస్తంబం వద్ద గల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లకి సేవలో భక్తులు, భజన మండలి సభ్యులు పాల్గొని భక్తిగీతాలు ఆలపించి నృత్యాల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు సుమన్, గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, చరణ్‌రెడ్డి, రవి, బొండ్ల ఆనంద్, శంకర్, ప్రశాంత్‌గౌడ్, అర్చకుడు శర్మ తదితరులు పాల్గొన్నారు.

పొతంగల్‌లో బీజేపీ నాయకుల ధర్నా

కోటగిరి,జూన్9(ఆంధ్రజ్యోతి): పొతంగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. రైతులకు బోనస్, రైతు భరోసా అందిస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు హన్మాండ్లు, మక్కయ్య, మోహన్, గంగారాం, నాగభూషణం, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ముత్యాల సునీల్ పరామర్శ

ఏర్గట్ల, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మీణ ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సోమవారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ మాజీ సర్పంచ్ మీణ భర్త పిట్ల నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గడ్డం జీవన్, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఇద్దరి విద్యార్థుల ఎంపిక

వేల్పూర్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం మోతె గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతికి చెందిన విద్యార్థులు ఎం.రశ్మిత, మనస్విత ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎపికైనట్లు హెచ్‌ఎం వైద్య గణేష్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన స్కాలర్‌షిప్ పరిక్షలో ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణత సాదించి స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు వారు తెలిపారు. వరుసగా గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ పాఠశాల నుంచి విద్యార్థులు నేషనల్ మీన్స్ కంమెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికవు తున్నందున విద్యార్థులను ఉపాధ్యాయులు మహేందర్, రత్నయ్య, సురేష్, పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి సీవీ నరసింహారావు అభినందించారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

భీమ్‌గల్ , జూన్ 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మండల అధ్యక్షుడు రవీందర్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఓఫంక్షన్ హాల్‌లో 11ఏళ్ల మోదీ ప్రభుత్వం- సంకల్పంతో సాకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పిలుపు మేరకు మాకే నాంపే ఏక్ పేడ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మల్కన్నగారి మోహన్, యోగేశ్వర నర్సయ్య, లక్ష్మణ్‌గౌడ్, మహి పాల్, మహేందర్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, పల్లికొండ ప్రసాద్,సంజయ్, ప్రకాష్‌నాయక్, వెంకటేష్, లింగం, రాజేశ్వర్ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

నవీపేట,జూన్9(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాళేశ్వర్‌కు చెందిన పుప్పాల బుచ్చక్క(108)అనే శతాధిక వృద్ధురాలు సోమవారం ఉదయం మృతి చెందారు. గత వారం క్రితం వరకు బుచ్చక్క తన పనులు తాను స్వయంగా చేసుకునే వారని గ్రామస్థులు తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, మనువలు, మనువరాళ్లు ఉన్నారు. బుచ్చక్క మృతి పట్ల గ్రామస్థులు విచారం వ్యక్తం చేశారు.

ఎస్టీలకు క్యాబినెట్‌లో సముచిత స్థానం కల్పించండి

నిజామాబాద్ అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలకు క్యాబినెట్‌లో సముచిత స్థానం కల్పించాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బంజారా సదర్ సంఘం అధ్యక్షుడు రాజునాయక్ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంజారా, లంబాడా ఓట్ల తో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని, కాని ఎస్టీలకు క్యాబినెట్‌లో సముచిత స్థానం కల్పించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలకు క్యాబినెట్‌లో అవకాశం ఇవ్వాలన్నారు. సమావేశంలో మోహన్‌నాయక్, కైలాష్ నాయక్, రాజునాయక్ పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు అధునాతన హంగులు

సుభాష్‌నగర్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలోని ఉపకేంద్రాలకు అధునాతన హంగులు కల్పించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బా, సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్‌లకు పెయింటింగ్‌లతో పాటు మెటల్ స్ప్రేయింగ్‌లను ఏర్పాటు చేశారు. సబ్‌స్టేషన్‌కు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. జిల్లాలోనే ప్రతీడివిజన్‌లో 10 సబ్‌స్టేషన్‌లకు రెనోవేషన్‌లో భాగంగా ఆధునిక హంగులు కల్పించారు.

'బోధన్ అభివృద్ధి కావొద్దనే మంత్రి పదవి ఇవ్వలేదు'

బోధన్‌రూరల్,జూన్9(ఆంధ్రజ్యోతి): బోధన్ నియోజకవర్గం అభివృద్ధి కావద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వడం లేదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి మచ్చలేని నాయకుడు అని ఆయన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మంత్రి పదవి ఇవ్వడంలో అధిష్టానం జాప్యం చేస్తుందన్నారు. ఈ పాటికే మంత్రి పదవి ఇవ్వాల్సి ఉందని నిజాయితీకి నిదర్శనంగా పని చేసే ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వెంటనే మంత్రి పదవి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

'బోధన్ నియోజకవర్గానికి అన్యాయం'

బోధన్‌రూరల్,జూన్9(ఆంధ్రజ్యోతి): బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో బీజేపీ నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కకపోవడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలన్నారు. ఆయనకు మంత్రి పదవి ఇవ్వకుండా నియోజకవర్గ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని ఆరోపించారు. వెంటనే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆయన డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి ఘన నివాళి

ఎడపల్లి, జూన్9(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా రాంచంద్రా బంజారా గ్రామపంచాయతీ కార్యదర్శి బానోత్ సోనాలి సోమవారం రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఎడపల్లి మండల పంచాయితీ కార్యదర్శులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ మన్సో హన్ శాస్త్రి, పంచాయతీ కార్యదర్శులు ఉదయ భాస్కర్, నాగరాజు గౌడ్, రాంరెడ్డి, గంగాధర్, రాజు, అఫ్రీన్, తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని డిపో మేనేజర్‌కు వినతి

రుద్రూరు, జూన్9 (ఆంధ్రజ్యోతి): రైడ్స్ అధ్యక్షులు కర్రోళ్ల కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం బోధన్ బస్‌డిపో మేనేజర్ విశ్వనాథ్‌ను కలిసి రుద్రూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అంగడిబజార్‌లో బస్సు ఎక్కి దిగడానికి అనుమతించే విధంగా వారి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని, అలాగే రుద్రూరు బస్టాండ్‌లో టాయిలెట్స్‌ను కూడా అందుబాటులోకి తేవాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైడ్స్ ఉపాధ్యక్షులు, కోశాధికారి, గౌరవ సలహాదారులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు శిక్ష

నిజామాబాద్ అర్బన్,జూన్ 9(ఆంధ్రజ్యోతి):మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలుశిక్షతో పాటు 30 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ తెలిపారు. ఈనెల 9న మద్యం తాగుతూ వాహనాలు నడిపిన వారిని సెకండ్‌క్లాస్ న్యాయాధికారి నూర్‌జాన్ ముందు హాజరుపర్చగా 30 మందికి రూ.57వేలు, ముగ్గురికి జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

కొడుకు సరిగ్గా మాట్లాడడంలేదని తల్లి ఆత్మహత్య

నిజామాబాద్ అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): కొడుకు తనతో ఫోన్‌లో సరిగ్గా మాట్లాడటం లేదని మనస్థాపంతో తల్లి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం నగరంలోని 3వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చంద్రశేఖర్ కాలనీలో నివాసం ఉండే హోలియా లక్ష్మి (44) ఇటీవల ఇంటిని కొనుగోలు చేయగా కుమారుడు రోహిత్ కొన్ని డబ్బులు పంపాడు. మిగతా డబ్బులు కొడుకును అడగగా అతను సరిగ్గా మాట్లాడకపోవడం, ఇంటి కొనుగోలుకు డబ్బులు సర్దుబాటు కాక మనస్థాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని లక్ష్మి ఆత్మహత్య చేసుకున్నట్లు 3వ టౌన్ ఎస్సై హరిబాబు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

హోమంలో పాల్గొన్న రజక సంఘం సభ్యులు

డిచ్‌పల్లి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఘన్‌పూర్‌లో సోమవారం రజక సంఘ ప్రతినిధులు మడేలయ్య స్వామి వారి 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సేవా సంఘం ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి సాయి లు, గ్రామ అధ్యక్షుడు బొల్లరం రమేశ్, ఉపాధ్యక్షుడు సాయిలు, కార్యదర్శి రవీందర్, కోశాధికారి గంగాధర్, ప్రధాన కార్యదర్శి సుమన్, సాగర్, రవి, శ్రీనివాస్, తిరుపతి, గ్రామ మహిళలు, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ

ఆర్మూర్ రూరల్ , జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లోని నాలుగవ వార్డులో సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను లబ్ధిదారులకు వార్డు ఇన్‌చార్జి గుర్రం సునీల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పెంట బోజారెడ్డి అందజేశారు. అనంతరం ఇండ్ల నిర్మాణానికి ముగ్గుపోశారు.

ఖుద్వాన్‌పూర్‌లో భూమి పూజ..

నంది పేట : మండలంలోని ఖుద్వాన్‌పూర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్మూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ భూమిపూజ చేశారు. మండలంలోని ఖుద్వాన్‌పూర్ గ్రామానికే అత్యధిక ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైనట్లు బైండ్ల ప్రశాంత్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కండెల నరేష్, ఇంది రమ్మ కమిటీ సభ్యులు మంగ్లారపు తుక్కన్న, ఎర్రక్క, గంగామణి, సాయన్న, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, లబ్ధిదారులున్నారు.

బోధన్ ఎమ్మెల్యేను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

నవీపేట,జూన్9(ఆంధ్రజ్యోతి): బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని సోమవారం పలువురు మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే స్వగృహానికి తరలివెళ్లారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్ రెడ్డికి స్థానం కల్పించాల్సిన అవశ్యకత ఉందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో భగవాన్, చల్లా రవీందర్, గంగాధర్, వసంత్, గోపాల్ తదితరులున్నారు.

న్యాయవాది గంట విప్లవ్‌కు సన్మానం

ఆర్మూర్‌టౌన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయవాదుల సహకార సొసైటీ సంయుక్త కార్యదర్శి ఏకగ్రీవంగా నియామకమైన న్యాయవాది గంట విప్లవ్‌కు న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. సోమవారం పట్టణంలోని బార్‌అసోసియేషన్ భవన్‌లో ఆయనను పట్టుశాలువ, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్, ఉపాధ్యక్షుడు గట్టడి ఆనంద్, చైతన్య, గంగారాం, లోక భూపతిరెడ్డి, గంట సదా నందం, గంగారెడ్డి, కృష్ణపండిత్, చిల్క కిష్టయ్య, ఎంకే నరేందర్ పాల్గొన్నారు.

రైల్వేగేట్‌మెన్ ఉరేసుకుని ఆత్మహత్య

నవీపేట, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మహంతంకు చెందిన 189 ఈ రైల్వేగేటు వద్ద విధులు నిర్వహిస్తున్న గేట్‌మెన్ విజయేంద్ర కుమార్ బైర్వా (29) సోమవారం తెల్లవారుజామున ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రంలోని షేక్‌పుర, సిక్రాయి, డౌసాకు చెందిన విజయేంద్ర కుమార్ బైర్వా సోమవారం తెల్లవారుజామున సుమారు 4:40గంటల సమయంలో గేట్‌మెన్ రూమ్‌లో విధుల్లో ఉండగా సిలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన తెలిపారు. మృతుడు గత సంవత్సరం నుంచి గేట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడని, కుటుంబ సమస్యలతో అతడు ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటాడని భావిస్తున్నట్లు రైల్వే ఎస్ఐ పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఆయన పేర్కొన్నారు. మృతుడు అవివాహితుడు అని రైల్వే ఎస్ఐ వివరించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

నవీపేట, జూన్9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అబ్బాపూర్(ఎం)లో బాధిత కుటుంబాన్ని సోమవారం పలువురు బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. నవీపేట సొసైటీ చైర్మన్ అబ్బన్న తల్లి ఇటీవల గుండె పోటుతో మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని జడ్పీ మాజీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.రాంకిషన్ రావులు వేర్వేరుగా పరామర్శించారు. కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, తెడ్డు పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్‌ను తొలగించాలని ప్రజావాణిలో దరఖాస్తు

కమ్మర్‌పల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి) : మండంలోని ఉప్లూర్ గ్రామంలో జనావాసాల మధ్య తీవ్ర ఇబ్బందిగా మారిన రైస్‌మిల్ వేరేచోటకు తరలించాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. రైస్‌మిల్ కారణంగా ప్రతీ రోజు దుమ్ముదూలిలతో పాటు శ్వాసకోశ వ్యాధిబారిన పడి ఇబ్బందులు ఎదర్కోవడమే కాకుండా అనారోగ్యాల పాలవుతున్నామన్నారు. కాగా ఈ విషయమై విచారణ జరిపించాలని ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్, టీజీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అదేశించినట్లు ఫిర్యాదుదారులు పోతుగణేష్, తక్కురి దేవ భూమన్న, జిందం రమేష్, తక్కూరి హన్మాండ్లు, శంతన్‌లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

వేల్పూర్ , జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు బీజేపీ కార్యకర్తలు వివరించాలని బీజేపీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి మల్కన్నగారి మోహన్ సూచించారు. సోమవారం వేల్పూర్ మండల బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షుడు బేల్దారి నవీన్ అధ్యక్షతన రామన్నపేట్ గ్రామంలో నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మల్కన్నగారి మోహ న్, మండల ప్రభరి, తోకల నర్సయ్య, మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బానుచందర్, లింగన్న, శక్తికేంద్ర ఇంచార్జులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

టీయూసీఐ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

జక్రాన్‌పల్లి , జూన్ 9 (ఆంధ్రజ్యోతి): టీయూసీఐ కార్మిక సంఘం తెలంగాణ ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ ఆర్మూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేవరాం పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అర్గుల్ గ్రామంలో గోడప్రతులను ఆవిష్క రించారు. నిజామాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అడిటోరియం నుంచి పాత కలెక్టర్ గ్రౌండ్ వరకు బహిరంగ సభ, ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

మాదిగ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వడం హర్షనీయం

సుభాష్‌నగర్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మాదిగ సామాజిక వర్గానికి మరో మంత్రి పదవిని అడ్లూరి లక్ష్మణ్‌కు కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఎంఆర్‌పిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆలూర్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

ఆలూర్ , జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు సౌందర్య, వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ భూసార ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించాలన్నారు. భాస్వరం ఎరువులను దుక్కిలో మాత్రమే వేయాలని పైపాలుగా వేయవద్దన్నారు. కార్యక్రమంలో ఏవో రాం బాబు, ఏఈఓలు రమ్య, వసుదాం, వెటర్నరి డాక్టర్ సందీప్‌రెడ్డి, ఏఎంసీ డైరె క్టర్ మల్లారెడ్డి, విజయ్, శ్రీనివాస్‌రెడ్డి మనిష్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని మనోహరాబాద్ గ్రామంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ సాగుపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్వేత, విజయ్ కుమార్, వ్యవసాయాధికారి దేవిక, పశువైద్యాధికారిణి అర్షిత, జేఎంకేపీఎం ఎఫ్‌పీవో చైర్మన్ తిరుపతిరెడ్డి, గోర్త రాజేందర్, నర్సింహారావు పాల్గొన్నారు.

డిగ్రీ దోస్త్ ప్రత్యేక కేటగిరి విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన

డిచ్‌పల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్సిటీ పరిధిలో దోస్త్ ఆన్‌లైన్ డిగ్రీ ప్రవేశానికి 2025 -26 సంవత్సరానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రత్యేక కేటగిరి (దివ్యాంగులు), సీపీపీ, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, ఎక్స్‌ట్రా కర్యుకలర్ యాక్టివిటీస్ విద్యార్థులకు ధ్రువపత్రాల పరిశీలన అడ్మిషన్ కార్యాలయంలో రెండో రోజు సోమవారం నిర్వహించారు. ప్రత్యేక కేటగిరిలో ఎన్‌సీసీ-3, స్పోర్ట్స్-4, అడ్మిషన్స్ పొందారని కో-ఆర్డినేటర్ డా.వాసం చంద్రశేఖర్ తెలిపారు. పరిశీలనలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రామస్వామి, ఫిజికల్ డైరెక్టర్ నేతా, నరేశ్, రవీందర్ నాయక్, పాల్గొన్నారు.

'కార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీని రద్దు చేయాలి'

నిజామాబాద్ కల్చరల్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): కార్మికులు చేసిన పనికి వేతనాలు చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీ కాంట్రాక్టును వెంటనే రద్దు చేయాలని బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అసిస్టెంట్ లేబర్ కమీషనర్ సమక్షంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌తో జరిగిన సమా వేశంలో ఆయన కార్మికుల సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, వాకర్స్ సప్లై యూనియన్ అధ్యక్షుడు రాహుల్, జిల్లా నాయకులు మురళి, రవి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

నందిపేట, జూన్ 09 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్) రాష్ట్ర నాయకులు కె.గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం నందిపేట మండల తహసీల్ధార్, మండల పరిషత్ అభివృద్ది కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు రాజలింగం, లస్మన్న, పుష్పా, గంగవ్వ తదితరులు ఉన్నారు.

'రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి'

కోటగిరి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్‌లో రైతు డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలో సోమవారం ప్రభుత్వ హామీల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పాత బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. హామీలను నెరవేర్చకుంటే సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను సైతం దగ్ధం చేస్తామన్నారు.

ఉపకరణాల పంపిణీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024-25 సంవత్సరానికి గాను సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి రసూల్‌బీ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్‌లోని రూమ్ నెంబర్ 17లోగల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

జోరుగా.. హుషారుగా ఖరీఫ్ పంటల సాగు

● పంటల సాగులో నిమగ్నమైన రైతులు



పంట విత్తేందుకు ట్రాక్టర్ ద్వారా భూమిని చదును చేస్తున్న దృశ్యం



పంట విత్తనాలను విత్తుతున్న మహిళ రైతులు

వేల్పూర్ , జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఈ సంవత్సరం వర్షాలు ముందుగానే కురవడం వల్ల మండల, గ్రామాలలోని రైతులు ఖరీఫ్ పంటల సాగులో రైతులు బిజీ అయ్యారు. మొక్కజొన్న, పసుపు, వరి, సోయాబీన్ పంటల సాగుపనులు రైతన్నలు నిమగ్నమయ్యారు. ప్రస్తుతం పొలాల్లో నారుమల్లు పనులు కొనసాగుతున్నాయి. మరోభారీ వర్షం పడితే పెద్దఎత్తున పంటలు విత్తే పనులు ఊపందుకోనున్నాయి. గత రబీ సీజన్‌లో రైతులు పండించిన పంటలను మార్కెట్‌లో అమ్ము కున్నారు. కాగా ప్రస్తుతం ఎప్పుడులేని విదంగా గతంలో కంటే పది రోజుల ముందునుంచే వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వ్యవసాయ భూములపై ఆధారపడివున్న రైతులు యథాతథంగా ఖరీఫ్ పంటలు సాగు చేయడంలో పూర్తిగా నిమగ్నమయ్యారు. అయితే జూన్ నెలలో మృగ శిర కార్తె ప్రారంభమైన తర్వాత భూములను దున్ని పంట సాగు చేసే వారు. ముందస్తుగా వర్షాలు కురువడం వల్ల మృగశిర కార్తె కంటే ముందుగానే పంటసాగు పనులను రైతులు ప్రారంభించారు. ప్రస్తుతం మార్కెట్‌లో పసుపుధర బాగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో గత ఏడాది కంటే పసుపుపంట సాగుపై అధిక మొత్తంలో రైతులు ఆసక్తి చూపుతున్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఖరీఫ్‌లో దాదాపు అన్ని పంటలు కూడా అదే విదంగా సాగుచేయనున్నారు. గత ఏడాది పసుపు 2వేల 900 ఎకరాల్లో సాగుచేయగా ప్రస్తుతం ఈ ఖరీఫ్‌లో 3వేల 200 ఎకరాలు సాగుచేయనున్నారు. గత ఏడాది కంటే 300 ఎకరాల్లో అధికంగా పసుపు సాగు పెరగనుంది. వరి గత ఏడాది 14వేల 600 ఎకరాల్లో సాగుచేయగా ఈ సారి 14వేల 700 ఎకరాలు సాగు చేయనున్నారు. మొక్కజొన్న గత ఏడాది మాదిరిగానే ప్రస్తుతం కూడా 7 వేల ఎకరాల్లో సాగుచేయడం జరుగుతుందని, అలాగే గత ఏడాదిలో సోయాబీన్ 700 ఎరాల్లో సాగుచేయగా ఈ సారి 500 ఎకరాల్లో మాత్రమే సాగు చేయనున్నారని ఏవో శృతి తెలిపారు. బోరు బావుల వద్ద సాగునీటి సౌకర్యం ఉన్న భూముల్లో రోహిణి కార్తె కంటె ముందుగానే మొక్కజొన్న పంటను సాగుచేయడం ప్రారంభించారు. పసుపులో అంతర్ పంటగా మొక్కజొన్న పంటను సాగుచేస్తున్నారు. ముఖ్యంగా పసుపు పంట సాగులో పశువుల పేడ, నల్లమట్టి, ఎరువులు, కూలీలతో కలిసి ఎకరానికి సుమారు 90వేల నుంచి లక్ష రూపాయల వరకు పెట్టుబడి చేస్తు పంటను సాగు చేస్తున్నామని రైతులు తెలిపారు. ప్రస్తుతం మండల గ్రామాల్లో ఖరీఫ్ పంటల సాగులో రైతుల హడావిడి, పంట చేనులో విత్తనాలు విత్తే పనుల్లో రైతులు, కూలీల సందడి కనిపిస్తుంది.

పంట సాగులో యూరియా వాడకం తగ్గించాలి: ఏవో శృతి

ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగవుతున్న పంటలకు యూరియాను మోతాదుకు మించి వాడకుండా చాలా వరకు తగ్గించాలి. మోతాదుకు మించి యూరియా వాడడం వల్ల పంటపై పురుగుల ఉధృతి పెరగడంతో పాటు పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుంది. పసుపు విత్తనాన్ని సైకోడర్మవిరిడి పౌడర్‌తో శుద్ధి చేసుకున్న తర్వాతనే భూమిలో విత్తాలి. నానో యూరియా వాడడంవల్ల పంట దిగుబడి పెరుగుతుంది. ఇటీవల మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచన సలహాలను రైతులు పాటించి పంట దిగుబడి పొందాలి.



చేపల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నాటి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నిర్మించే ప్రదేశం



మంత్రి ప్రారంభించిన శిలఫలకం (ఫైల్)



చేపలు విక్రయించే స్టాల్

చేపల మార్కెట్‌కు పనుల ప్రారంభమెన్నడో..?!

● నాడు మాజీ మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన

● నేటికీ ప్రారంభానికి నోచుకొని పనులు ● మత్స్యకార్మికుల వ్యాపారానికి అందని సేవలు

డిచ్‌పల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రూ.50 లక్షలతో (నీలి విప్లవం స్కీం) చేపల మార్కెట్ నిర్మించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా 2023 సెప్టెంబరు 14న ఘనంగా శంకు స్థాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు పనుల ఊసే లేకపోవడంతో శిలఫలకం వెక్కిరిస్తుంది. రాష్ట్రంలో శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హడవిడిగా శంకు స్థాపన చేశారు. దీని కోసం చెరువుకట్టపై ఖాళీ ప్రదేశాన్ని చదును చేయించారు. నిర్మాణ పనులు ప్రారంభం కాకముందే చేపల విక్రయం స్టాల్‌ను తీసు కొచ్చి అక్కడ ఏర్పాటు చేశారు. కానీ నిర్మాణ పనులు మాత్రం ప్రారంభకాకపోవడంతో మత్స్యకార్మికుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. చేపల విక్రయం రోడ్డు పక్కన జరగడమే అదే తంతువుగా మారింది. మత్స్యకార్మికులకు కనీస వసతులు లేక డిచ్‌పల్లి మార్కెట్‌లో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. మూత్రశాలలు, తాగు నీరు వంటి వసతులు ఏమి లేవు. దీంతో దూర ప్రాంతాల నుంచే వ్యాపారులకు, మత్స్యకార్మికులు ఇక్కట్లు పడుతున్నారు. ప్రతీ ఆదివారం డిచ్‌పల్లిలో చేపల విక్రయాలు అధికంగా జరుగుతుంటాయి. నిజామాబాద్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, మోపాల్ చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు, ఈ మార్కెట్‌కు వస్తుంటారు. బుధవారం వారంతపు సంతతో ఈ చేపల మార్కెట్ రద్దీగా ఉంటుంది. వసతులు లేక వ్యాపారస్థులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం వచ్చి ఏడాదిన్నర గడిచిన ఈ పనులు ప్రారంభం కావడం లేదు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి గతంలో రామడుగు ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల కార్యక్రమ సభలో మాట్లాడుతూ.. డిచ్‌పల్లి కేంద్రంలో మంజూరైన చేపల మార్కెట్‌కు తాను ఫిషరిస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్‌తో కలిసి సీఎంని కలుస్తామని డిచ్‌పల్లి చేపల మార్కెట్‌కు మరో 50 లక్షల రూపాయలు అదనంగా మంజూరు చేయించి కోటి రూపాయలతో అతిపెద్ద చేపల మార్కెట్ నిర్మి స్తామని చెప్పి నెలలు గడుస్తున్న ఇంత వరకు ఎటువంటి కదలికరాలేదని మత్స్య కార్మికులు వాపోతున్నారు. ఇప్పటికైన ఎమ్మెల్యే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, మత్స్యకార్మికులకు, వ్యాపారస్థులకు న్యాయం చేయాలని, చేపల మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.



మోదుగ ఆకులతో కుట్టిన విస్తరాకులు



విస్తరాకులు కుట్టేందుకు ఆరబెట్టిన మోదుగ ఆకులు



అటవీ ప్రాంతంలో ఉన్న మోదుగ చెట్టు

పేపర్ ప్లేట్ల రాకతో కనుమరుగైన మోదుగ విస్తర్లు

● గతంలో కుటీర పరిశ్రమగా వెలిగిన వైనం

● నేడు ప్లాస్టిక్ రాకతో మోదుగ విస్తర్లు మాయం

● మోదుగ ఆకు విస్తర్లకు పూర్వ వైభవం వచ్చేనా..!

పెద్దకొడప్‌గల్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): గత 20 సంవత్సరాల కిందట గ్రామాలతో పాటు, పట్టణాలలో ఏదైనా శుభకార్యం చేస్తే ఆ కార్య క్రమానికి హాజరైన వారికి కడుపునిండా భోజనం వడ్డించేవారు. భోజనం చేసేందుకు గాను మోదుగ ఆకులతో కుట్టిన విస్తర్లు వినియోగించేవారు. భోజనం చేసిన తర్వాత విస్తరాకులను పశువులు పేడ కలిగిన పెంటలలో వేయడంతో విస్తరాకులు కూడ శిథిలంగా మారి ఎరువుగా మారేది. అయితే రాను రాను అటవీ ప్రాంతాలలో మోదుగ చెట్లు తగ్గడం, ప్లాస్టిక్ రాకతో మోదుగ ఆకులతో తయారు చేసిన విస్తరాకులు మాయమయ్యాయి. నేడు ఏ శుభకార్యంలో చూసిన ప్లాస్టిక్ పేపర్‌తో చేసిన విస్తరాకులు దర్శమిస్తున్నాయి. మరో పక్క పర్యావరణ ప్రేమికులు ప్లాస్టిక్‌తో తయారు చేసిన ఈ ప్లేట్లలో తినడం ద్వారా క్యాన్సర్ వంటి రోగాలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేసిన ప్రజలు మాత్రం పేపర్ ప్లేట్లనే వాడుతున్నారు. దీంతో పేపర్ ప్లేట్లు భూమిలో శిథిలం కాకుండ అలాగే ఉండి పర్యావరణానికి ముప్పు కల్తిస్తున్నాయి. అంతేగాక ఫంక్షన్ హాలు సమీపంలో లేదా చెరువు, అటవీ ప్రాంతాలలో పారేసిన ప్లాస్టిక్ పేపర్లు మనుషుల పాలిట శాపంగా మారి వివిధ అనారోగ్యాలకు దారి తీస్తున్నాయి.

గతంలో కుటీర పరిశ్రమగా వర్ధిల్లిన మోదుగ విస్తరాకుల తయారీ

సుమారు 20 నుంచి 30 సంవత్సరాల కిందట వేసవికాలంలో అటవీ ప్రాంతానికి సమీపంగా ఉన్న గ్రామాల్లో తునికాకుతో పాటు గ్రామీణులు మోదుగ ఆకులను అటవీ ప్రాంతం నుంచి సేకరించి ఇంటికి తీసుకవచ్చి వాటిని ఎండ బెట్టి చీపురు పుల్లలు, జొన్న కట్టెలను పుల్లలుగా మార్చి విస్తరాకులను కుట్టేవారు. దీంతో ఏ ఇంట్లో చూసిన మోదుగ ఆకులతో కుట్టే విస్తరాకులు కనబడేవి. ఇక గ్రామాలలో ఏ శుభకార్యం జరిగిన, లేదా ఇంటికి ఎవరైనా అతిథులు వచ్చిన ఈ విస్తరాకులలో వడ్డించేవారు. అంతేగాక శుభకార్యాలు చేసే వారు కార్యక్రమానికి వచ్చిన వారికి బోజనం వడ్డించేందుకు గాను విస్తరాకులను కొనుగోలు చేసి తెచ్చుకునేవారు. గతంలో 100 ఆకులు కలిగిన మోదుగ విస్తరాకుల కట్ట రూ.100 నుంచి రూ. 150 వరకు అమ్మేవారు. మోదుగ విస్తరాకులలో భోజనం చేయడం వలన ఎలాంటి రోగాలు దరిచేర వని ప్రజలు నమ్మేవారు. అయితే నేడు ఎన్ని డబ్బులు పెట్టి మోదుగ విస్తరాకులను కొందామన్న అందుబాటులో ఉండటం లేదు. పల్లెల్లో ఎవరో ఒకరు తమకు కావాల్సినంత వాటిని మాత్రమే కుట్టుకుని వినియోగించు కుంటున్నారు. గతంలో వందల మందికి ఆధారం చూపిన మోదుగ విస్తరాకులు కుటీర పరిశ్రమగా వర్ధిల్లి నేడు ప్లాస్టిక్ భూతం దాటికి కనుమరుగయ్యాయి.

ప్లాస్టిక్ పేపర్ రాకతో మోదగ ఇస్తరాకులు మాయం..

రాను రాను ప్లాస్టిక్ మార్కెట్‌ను ముంచెత్తడంతో మోదుగ ఇస్తరాకులు మాయం అయ్యాయి. చేతిలో సంచి మొదలు కుని అన్నీ ప్లాస్లిక్‌తో తయారు చేసినవి రావడంతో సహజసిద్ధంగా తయారయ్యే వస్తువులు మాయం అయ్యాయి. అటవీ ప్రాంతం నుంచి మోదుగ ఆకులను సేకరణ చేయడం, అటవీ ప్రాంతాలలో ఆ చెట్లు తగ్గడంతో పాటు ప్రజలు సుఖానికి అలవాటు పడటంతో మోదుగ ఇస్తరాకులు కనుమరుగయ్యాయి. నేటి పిల్లలకు విస్తరాకులు అంటే పేపర్‌తో తయారయిన విస్తరాకులు చూపిస్తారు తప్పా మోదుగతో చేసిన విస్తరాకులు తెలియక పోవడం గమనార్హం. సహజ సిద్దంగా లభించే వస్తువులు కన్నా ప్లాస్లిక్‌తో తయారు చేసిన వస్తువులు అందుబాటులో ఉండటంతో జనాలు ప్లాస్టిక్ వైపే మొగ్గుచూపుతున్నారు. ప్లాస్టిక్‌తో చేసిన వస్తువులను వాడకూడదని, దీంతో పర్యావరణం దెబ్బతినడంతో పాటు రోగాలు వస్తాయని పర్యావరణ ప్రేమికులు ఎంత చెప్పిన ప్రజలు అర్థం చేసుకోలేకపోవడం నిజంగానే దురదృష్టం.

ప్రభుత్వం ప్రోత్సహిస్తే కుటీర పరిశ్రమలకు జీవం

గతంలో గ్రామాల్లో కుటీర పరిశ్రమగా వర్ధిల్లిన మోదుగ ఆకుల విస్తరి తయారీ కేంద్రాలు ప్లాస్టిక్ రాకతో మరుగునపడ్డాయి. ఎంతో మంది విస్తరాకులను కుట్టి అమ్ముకోవడం వలన తమ కుటుంబ భారాన్ని దించుకునేవారు. అయితే గతంలో విధంగా మోదుగ ఆకులతో చేసిన ఇస్తర్లు అందుబాటులోకి రావాలంటే ప్రభుత్వం మహిళ సంఘాల ద్వారా ఈ పరిశ్రమను నిర్వహిస్తే తిరిగి మోదుగ విస్తరాకులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తులకు ప్రభుత్వం ఏ విధంగా అయితే చేయూత నందిస్తుందో ఈ ప్రాంతంలో కూడా అలాగే ప్రోత్సాహం అందించాలని ప్రజలు కోరుతున్నారు.



మోర్తాడ్ బస్టాండ్ ప్రాంతంలో కొనసాగుతున్న బ్రిడ్జి పనులు

నాలుగేళ్లకు బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం

మోర్తాడ్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మోర్తాడ్ జాతీయ రహదారిని నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గమధ్యలో కూలిన బ్రిడ్జికి ఎట్టకేలకు మోక్షం లభించింది. కూలిన నాలుగేళ్ళకు బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణంతో రైల్వే ప్రయాణికుల ఇబ్బందులు తీరనున్నాయి. మొండివాగుపై గతంలో చిన్నగా వంతెన ఉండడంతో భారీ వర్షాలకు బ్రిడ్జి కూలిపోవడంతో పాటు రెండువైపుల బ్రిడ్జిపక్కన వేసిన మట్టిరోడ్డు కూడా కొట్టుకుపోయింది. దీంతో రైల్వే ప్రయాణికులు రావడానికి, పోవడానికి ఎన్నో అవస్థలు పడ్డారు. నిజామాబాద్ తర్వాత అతిపెద్ద రైల్వేస్టేషన్ మోర్తాడ్‌లోనే ఉంది. ఈ స్టేషన్ నుంచి కరీంనగర్, బొంబాయికి వెళ్లే వారు అధికంగా ఉంటారు. నాలుగు సంవత్సరాలుగా ఇబ్బందులు పడ్డ ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని వర్షాలు పడక ముందే యుద్ధ ప్రాతిపధకన పూర్తిచేస్తే మంచి దని అంటున్నారు. మళ్లీ వర్షాలు కురిస్తే నిర్మాణ పనులు నిలిచిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు అభిప్రాయ పడుతున్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బ్రిడ్జి పూర్తయితే ఆటోవాలాలకు మంచి రోజులు ..

- అర్షద్, మోర్తాడ్



రైల్వే బ్రిడ్జి సకాలంలో పూర్తయితే ఆటోవాలలకు మంచి రోజులు వస్తాయి. రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్‌కు, మోర్తాడ్ బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లాలన్న ఆటోలు అందుబాటులో ఉంటాయని దీంతో ఆటోలకు గిరాకి పెరుగుతుంది.

టీయూ స్నాతకోత్సవానికి హాజరుకండి

● గవర్నర్‌కు ఆహ్వానం అందజేసిన టీయూ వీసీ యాదగిరి రావు



టీయూ స్నాతకోత్సవానికి హాజరుకావాలని వర్సిటీ చాన్స్‌లర్, గవర్నర్‌ను కలిసిన టీయూ వీసీ యాదగిరి రావు

డిచ్‌పల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి తెలంగాణ యూనివర్సిటీలో జూలై మూడో వారంలో జరిగే విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని గవర్నర్, వర్సిటీ చాన్స్‌లర్ జిష్ణుదేవ్ వర్మను టీయూ వీసీ ప్రొ.యాదగిరిరావు ఆహ్వానం అందజేశారు. రాజ్‌భవన్‌లో సోమవారం గవర్నర్‌ను కలిసిన టీయూ వీసీ తెలంగాణ విశ్వ విద్యాలయంలోని పలు అంశాలను వివరించారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యా ద్వారానే రాష్ట్ర సమాగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని గవర్నర్ పిలుపునిచ్చారు. సాంకేతిక విద్యా అభివృద్ధితో పాటు వర్సిటీలలో జరిగే మానవ వనరుల అభివృద్ధి కూడా ప్రధాన భూమిక పోశిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యారంగ వికాసానికి ప్రాంతీయ వర్సిటీలు నిర్మాణాత్మక కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రాంతంలో అనేక విలువైన సహజ వనరులు ఉన్నాయని వాటిని వెలికి తీసే దిశగా విభిన్న రంగాల్లో లోతైన పరిశోధనలు వర్సిటీలలో జరగలన్నారు. ఈ క్రమంలో తెలంగాణ వర్సిటీ పరిధిపై, విద్యా అభివృద్ధిపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు రాష్ట్ర విద్యారంగం పట్ల దార్శనికతతో కూడిన పలు సూచనలు ఇచ్చారని వీసీ యాదగిరి తెలిపారు.

జైల్లో పెట్టిన రైతులను విడుదల చేయాలి

నిజామాబాద్ కల్చరల్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): గద్వాల్ జిల్లా జోగులాంబ మండలంలోని పెద్ద ధన్వాడాలో ఇథనాయిల్ ఫ్యాక్టరీని అడ్డుకున్న రైతులపై అక్రమ కేసులతో జైల్లో పెట్టిన రైతులను వెంటనే విడుదల చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కోటగల్లిలోగల ఎన్ఆర్ భవన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇథనాయిల్ ఫ్యాక్టరీ వల్ల గాలి, నీరు, భూమి కలుషితమై ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ఫ్యాక్టరీ మాకు వద్దన్నా ఆ ఫ్యాక్టరీ నిర్మాణం జరపడానికి పూనుకోవడంతో అక్కడి రైతులు వ్యతిరేకించడంతో వారిపై కేసులు పెట్టి జైలుకు పంపడాన్ని ఆయన ఖండించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన అంటూ రైతులపైనే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం ఇప్పటి వరకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు దొరకక రైతులు అవస్తలు పడుతున్నారన్నారు. రైతులకు ఉచితంగానే విత్తనాలు, ఎరువులు, మందులు అందజేయాలని అర్హులైనటువంటి రైతులందరికి సరిపడా రుణాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి కానీ వ్యాపారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతకుముందు ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వాలి నర్సయ్య మృతికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయరెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రన్న, సాయిలు, సహాయ కార్యదర్శి పర్వన్న, నాయకులు పోచన్న పాల్గొన్నారు.

ప్రజావాణికి 135 వినతులు



వినతులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్, తదితరులు

నిజామాబాద్ అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి):ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతీవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 135 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ఇతర అధికారులు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. జెడ్పీసీఈవో సాయాగౌడ్, డీపీవో శ్రీనివాస్, ఏసీపీ వెంకటేశ్వర్‌రావు తదితరులు వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ జాతీయ టోర్నీకి ఎంపికైన విద్యార్థులు

సిరికొండ జూన్ 9(ఆంధ్రజ్యోతి)బెంగూళూరు పట్టణంలో జరుగనున్న జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ క్రీడల పోటీలకు నిజామాబాద్ పైరేట్స్ జట్టుకు ఎంపికైన సిరికొండ విద్యార్థులు.ఆర్మూర్ మినీ స్టేడియంలో జరిగిన అండర్ -11 ఛాంపియన్ షిప్‌ను ఉభయ రాష్ట్రాల టోర్నీలో కప్‌ను కైవసం చేసుకోవడంతో జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. నిజామాబాద్ పైరెట్ జట్టు(ఓపాఠశాల విద్యార్థులు) బెంగూళూరులో జరుగన్ను జాతీయ క్రీడల పోటీలలో ఉభయ రాష్ట్రాల తరపున సిరికొండ విద్యార్థులు పాల్గొంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సయ్య తెలిపారు.గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను నర్సయ్య అభినందించారు. ఈ క్రీడల పోటీలలో క్రీడ నైపుణ్యంతో విజయ సాధన కోసం పోటీ పడాలని ఆయన క్రీడకారులను కోరారు. బేస్‌బాల్ కోచ్ అనికేత్,సంతోష్ విద్యార్థుల వెంట బెంగుళూరు వెళ్లారు.

రాష్ట్ర అండర్-19 పోటీలకు జిల్లా జట్టుక ఎంపిక

సుభాష్‌నగర్,జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అండర్-19 పోటీలకు జిల్లా ప్రాబబుల్స్‌ను ఎంపిక చేసినట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రసేన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో సోమవారం ఈ ఎంపికలను నిర్వహించారు. ఎంపికల కోసం సుమారు 100 మందికి పైగా క్రికెట్ క్రీడాకారులు హాజరయ్యారు. అందులో నుంచి 70 మంది ప్రాబబుల్స్‌ను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులకు లీగ్ మ్యాచ్‌లు ఆడించి ఇందులో ప్రతిభకనబర్చిన 15 మంది క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. బుధవారం నుంచి ప్రాక్టిస్ మ్యాచ్‌లు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ఓపెన్ ఇంటర్, ఎస్సెస్సీ ఫలితాల విడుదల

నిజామాబాద్ అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా నిర్వహించిన ఎస్సెస్సీ ఇంటర్ పరీక్ష ఫలితాలు విడుదలైనట్లు డీఈవో అశోక్ తెలిపారు. ఓపెన్ ఎస్సెస్సీలో 1541 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 1350 మంది ఉత్తీర్ణులయ్యారని జిల్లా 87.61 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచిం దన్నారు. ఇంటర్మీడియెట్‌లో 2018 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 1367 మంది ఉత్తీర్ణులు కాగా జిల్లా 67.74 ఉత్తీర్ణత శాతంతో రాష్ట్రంలో 10వ స్థానంలో నిలిచింద న్నారు. ఫలితాలను తెలంగాణ ఓపెన్ స్కూల్ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని అదే విధంగా రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కొరకు ఈనెల 12 నుంచి 18 వరకు ఫీజు చెల్లించ వచ్చన్నారు. ఇంటర్మీడియెట్‌లో రీకౌంటింగ్ కొరకు ఒక సబ్జెక్టుకు రూ.400లు, రీవెరిఫికేషన్ ఫోటో కాపీ కొరకు రూ.1200లు చెల్లించాలన్నారు. 10వ తరగతి రీకౌం టింగ్ కొరకు ఒక్కో సబ్జెక్టుకు రూ.350, రీవెరిఫికేషన్ ఫోటో కాపీ కొరకు రూ.1200లు చెల్లిం చాలన్నారు. ఇతర వివరాల కొరకు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ తూల రవీందర్ 8008403518 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.


మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ఇందల్వాయి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిర్నాపల్లి గ్రామానికి చెందిన గూండ్ల కిషన్ ఆదివారం చెరువులో పడి ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలిసిందే. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం పేద కుటుంబం కావడంతో మత్స్యకారుల సంఘం తరఫున గౌరారం గ్రామానికి చెందిన మత్స్యకారుల సంఘం సభ్యులు రూ.5వేలను బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. అనంతరం బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు గూండ్ల ప్రసాద్, ఉపాధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్, కార్యదర్శి పల్లికొండ నర్సయ్య, సభ్యులు అశోక్, పల్లికొండ నరేష్, పల్లికొండ రమేష్, అశోక్, అజయ్, పల్లికొండ గంగాధర్, లక్ష్మి, చిన్నగంగారాం, లలిత, తదితరులు పాల్గొన్నారు.

నందిపేటలో పూర్వ విద్యార్థుల రజతోత్సవం



గురువులతో 2000-2001 పూర్వ విద్యార్థులు

నందిపేట, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నవోదయ హైస్కూల్‌లో సోమవారం పూర్వ విద్యార్థుల (2000-2001 ఎస్ఎస్‌సీ బ్యాచ్) రజతోత్సవ సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిన్నతనంలో కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వెల్లడించారు. ఇక్కడికి వచ్చిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కారణం కష్టపడి చదవడమేనని అన్నారు. పూర్వ విద్యార్థులు అందరు ఒకే చోటికి చేరుకొని సమ్మేళనం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు అలింగనం చేసుకొని ఆనందాన్ని పంచుకున్నారు. పిల్లా, పాపలతో సమ్మేళనంకు వచ్చిన వ్యక్తులు పరిచయం చేసుకు న్నారు. గతంలో జరిగిన అనుభూతి సంఘటనలను నెమరేసుకున్నారు. 2000-2001 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల పిల్లల డ్యాన్సులు చేశారు. పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, గణేష్, రమేష్, ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన నార్కోటిక్ సీఐ అందె పూర్ణేశ్వర్, సైబర్ క్రైం హైదారాబాద్ సీఐ శ్రావణ్ కుమార్, రిటైర్డ్ ఆర్మీ శ్రీధర్, కండెల బోజరాజు, హఫీజ్, బందం రాజు, శివరాం, విక్రం, రవి కుమార్, ముత్తెన్న తదితరులు ఉన్నారు.



ముదక్‌పల్లి బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు



పెర్కిట్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



బుస్సాపూర్‌లో బడిబాటలో పాల్గొన్న ఎంఈవో

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

మోపాల్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి):బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ముదక్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం గ్రామంలో తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని ముదక్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రతీరోజు గ్రామంలో వాడవాడలా తిరుగుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతున్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్యక్రమంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేస్తుందని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలల్లో కూడా అన్ని వసతులను కల్పించడం జరిగిందని అన్నారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించకుండా ఇతర పనుల్లో పెట్టవద్దని కోరారు. తమ పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులపై ఆధారపడి ఉందని అన్నారు.

● ప్రభుత్వ పాఠశాలలో చేరాలని ఉపాధ్యాయుల ప్రచారం

ఆర్మూర్ రూరల్: ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని పెర్కిట్‌లో సోమవారం ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో బాగంగా పెర్కిట్, కొటార్మూర్, పిప్రి గ్రామాలలో ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితవసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తమపిల్లలను ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఆర్‌పి దశరత్, విడిసి సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కృషి

మెండోరా: బడిబాట ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలో పేతానికి కృషి జరుగుతుందని ఎంఈవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బుస్సాపూర్‌లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉత్తమ బోధన అందిస్తున్నామని ప్రైవేట్ పాఠశాలలను నమ్మి డబ్బులు వృదా చేసుకోవద్దని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

బాల్కొండ: ప్రభుత్వ బడిలోనే పిల్లల్ని చేర్పించాలని ఎంఈవో రాజేశ్వర్ అన్నారు. సోమవారం జలాల్‌పూర్‌లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఐదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఇందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విడిసి సభ్యులు, హెచ్‌ఎం అభిమన్యు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోటగిరి: విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోటగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ్ చందర్ కోరారు. కోటగిరి మండల కేంద్రంలోని రచ్చగల్లీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాటశాలల్లో అన్ని రకాల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య బోధన, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమోహన్, శివ కుమార్, బస్వంత్ రావు, లత, తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు: ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన ఉంటుందని రైడ్స్ అధ్యక్షులు కర్రోళ్ల కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం రుద్రూరు మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధనతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి కట్ట శ్రీనివాస్ రావు, రైడ్స్ అధ్యక్షులు కర్రోళ్ల కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

జిల్లాలో గాలి వాన బీభత్సం

(ఐదో పేజీ తరువాయి)

సిరికొండ నుంచి భీమ్‌గల్ వెళ్లాలంటే న్యావనంది గ్రామం నుంచి తిరిగి రావాల్సి వచ్చింది. కొండపూర్ ఇంటిప్ప తండా వద్ద రోడ్డుపై మరో చెట్టు బలమైన గాలులకు పడిపోవడం వల్ల కామారెడ్డి నుంచి భీమ్‌గల్ వెళ్లే బస్సులు ఇతర రవాణా సౌకర్యాలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే ఒంటిప్ప తండా వద్ద గిరిజనులు చెట్టును తొలగించి బస్సుల రాకపోకలను పునరుద్ధరించారు.

నందిపేట: మండలంలో సోమవారం రాత్రి ఈదురు గాలుల వర్షం బీభత్సం సృష్టించింది. మండలంలోని వెల్మల్, తల్వేద, నందిపేట, చింరాజ్‌పల్లి, లక్కంపల్లి తదితర గ్రామాల్లో చెట్లు నేలకొరిగాయి. మండలంలోని వెల్మల్ బ్రిడ్జికి ముందు పెద్ద చెట్టు రోడ్డుకు అడ్డంగా విరిగి పడడంతో రాకపోకలు నిలిచాయి. ఆలూర్ నుంచి వచ్చే ప్రయాణికులు కల్లెడ, దేగాం నుంచి వెళ్లారు. అలాగే చింరాజ్‌పల్లి, తల్వేద గ్రామాల మధ్య చెట్లు విరిగి పడడంతో అధికారులు తొలగించారు. నందిపేట మండల కేంద్రంలో ఆర్మూర్ బైపాస్ రోడ్డు ప్రక్కన వేప చెట్టు రోడ్డుకు అడ్డంగా పడడంతో డీసీసీబీ బ్యాంకుకు వెళ్లే దారి మూత పడింది. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోంటున్నారు. అంతే కాకుండా ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగిపడడంతో సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవానికి రావాలి

(ఐదో పేజీ తరువాయి)

ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. రైతులు పండించే పసుపుకు సరైన ధర వచ్చే విధంగా చూడటంతో పాటు ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తారు. పసుపు సాగులో ఆధునిక మెలకువలను నేర్పడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందే విధంగా చూస్తారు. పసుపు దిగుబడి పెంచడంతో పాటు ఎగుమతికి అవసరం ఉన్న వంగడాలను పండించే విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తారు. పసుపు పండించడంతో పాటు దానిని వాణిజ్య పరంగా అమ్మేందుకు పసుపు ఆధారిత పరిశ్రమలు పెట్టేందుకు ప్రోత్సాహాన్ని అందించనున్నారు. రైతు కోఆపరేటివ్ సొసైటీల ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు సహకారం అందిస్తారు. పసుపు ద్వారా పలు ఉత్పత్తులను తయారు చేయడంతో పాటు మార్కెటింగ్ చేసే విధంగా రైతులకు అవగాహన కల్పిస్తారు. సరైన శిక్షణను అందించేందుకు ఏర్పాట్లను చేస్తారు. హోంమంత్రి వచ్చిన సమయంలో పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకుపోవడంతో పాటు పసుపు ఆధారిత పరిశ్రమలను కూడా పరిశీలించే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. నిజామాబాద్ కేంద్రంగానే బోర్డు కార్యాలయం నడిచే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రైవేటు భవనంలో ఉన్న కార్యాలయాన్ని ఈ కొత్త కార్యాలయానికి తరలించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేస్తున్నారు.

కాంగ్రెస్ నేతల రాజీనామాల పర్వం!

(ఐదో పేజీ తరువాయి)

బ్లాక్‌కాంగ్రెస్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లతో పాటు ఇతర నేతలు ఆ లేఖలో సంతకాలు చేశారు. కాగా, పార్టీ కోసం పనిచేసిన వారికి కాకుండా మధ్యలో వచ్చిన వారికి పదవులను ఇస్తున్నారని, దీనివల్ల పార్టీకి తీరని నష్టం జరుగుతుందని పీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు మంత్రి పదవి రాకపోవడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్ఠానం పట్టించుకొని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

బీఎల్‌వోలకు గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలి

: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

నిజామాబాద్ అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): బూత్‌స్థాయి అధికారుల కు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని ఈనెల 25లోగా ఆ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారి సి.సుదర్శన్‌రెడ్డి సూచించారు. సోమ వారం ఆయన వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1200పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని ప్రస్తుతం 1200లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల న్నారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతి పాదనల జాబితాను ఈనెల 20లోగా పంపించాలని ఆయన సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవల్ అధికారులను నియమిం చాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని ఒక వేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్‌వాడీ కార్యకర్తలను నియమించ వచ్చన్నారు. ఎస్.ఎస్.ఆర్.2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళి కను రూపొందించుకోవాలని ఈనెల 15వ తేదీలోపు తమకు వివరాలు సమర్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ఆర్‌డీవో రాజేంద్రకుమార్, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాల్‌రాజ్, విజయ్‌కాంత్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పొతంగల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పొతంగల్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

కోటగిరి,జూన్9(ఆంధ్రజ్యోతి): పొతంగల్ జిల్లా పరిషత్ పాఠశాల 1997-98బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 17ఏళ్ల తర్వాత కలుసుకున్న పాత స్నేహితులు ఆనందోత్సహాలతో ఒకరినొకరు పలకరించుకున్నారు. తమ పాత రోజులను తరగతి గదిలో జరిగిన సరదా సన్నివేశాలను నెమరువేసుకున్నారు. అనంతరం తమకు విద్యబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు రాంరెడ్డి, శ్రీరాములును ఘనంగా సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం అందరు కలిసి విందులో పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులందరికీ మరిచిపోలేని మధుర అనుభూతిని కలిగించిందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీకర్, మహేందర్, వినోద్, సంతోష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు జీవనభృతి అమలు చేయాలి

ఏర్గట్ల, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వ్యవ సాయ కూలీలకు 12వేల జీవనభృతి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఏఐపికెఎమ్ఎస్ నిజామాబాద్ రూ రల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షుడు జి కిషన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 55 శాతం వ్యవసాయ కార్మికులు ఉన్నరని వీరికి సరి యైన పని దొరకలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణ మే వ్యవసాయ కార్మికులకు 12వేల జీవనభృతి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని లేని యెడల ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెమ్మ, అశోక్, దయల్ సింగ్, రాజమణి, రాములు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఏఐపీకేఎమ్ఎస్ సభ్యులు

జిల్లా నేతల్లో మంత్రి పదవికి అర్హులే లేరా?

- జిల్లాపై కాంగ్రెస్ సవితితల్లి ప్రేమ చూపిస్తుంది
- మంత్రి లేకపోవడం వల్ల నిధులు రావడం లేదు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి

సుభాష్‌నగర్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన నేతల్లో మంత్రి పదవికి అర్హులు ఒక్కరు కూడా లేరా అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాపై కాంగ్రెస్ సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. మంత్రి పదవి ఇవ్వలేని అసమర్థత నాయకులు ఈ జిల్లాలో ఉన్నారని కాంగ్రెస్ భావిస్తుందా అని అన్నారు. మంత్రి పదవి లేకపోవడం వల్ల నిధులు రావడం లేదని మంత్రి ఉంటే జిల్లా సమస్యలపై అధికారులతో నేరుగా పర్యవేక్షించవచ్చని అన్నారు. జిల్లాలో ఓడిపోయిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలుగా చెలామని అవుతున్నారని, గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రులుగా స్థానం కల్పించడం లేదన్నారు. మంత్రి వర్గంలో బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దళితులకు న్యాయం జరిగిన బలహీన వర్గాలకు అన్యాయం చేశారని అన్నారు. జిల్లా చరిత్రలో మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న జూపల్లి సుడిగాలి పర్యటన తప్ప.. జిల్లాకు చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగొళ్ల లక్ష్మీనారాయణ, కొండ ఆశన్న, పద్మారెడ్డి, నాగరాజు, ఓంసింగ్, నాయుడి రాజన్న, యాదాల నరేష్, ఆమందు విజయ్‌కృష్ణ, చిరంజీవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

(ఐదో పేజీ తరువాయి)

కుట్టడం పూర్తయిందని అభినందించారు. మిగతా10 శాతం పనులను వేగంగా జరిపి విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి ప్రతీ విద్యార్థికి ఏకరూప దుస్తులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభోత్సవం పండగ వాతావరణంలో జరగాలని ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇచ్చి పరిసరాలను పరిశుభ్రం చేయాలన్నారు. రాష్ట్రంలో త్వరలో 1000 అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టారని మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్‌ల నిర్వాహణ ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో పెట్రోల్ బంక్‌ల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, మహిళా సంఘాల ద్వారా రైస్‌మిల్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల స్థాపన, అద్దె బస్సుల నిర్వాహణ వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు.. గాంధీ జయంతి నాటికి మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సీఎస్ రామకృష్ణరావు మాట్లాడుతూ.. వంద శాతం పిల్లలు బడులలో నమోదై ఉండాలని బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలన్నారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, డీఆర్‌డీవో సాయాగౌడ్, డీఈవో అశోక్, జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి రసూల్‌బీ, డీపీవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వివేక్‌కు మంత్రి పదవి దక్కడంపై మాలమహానాడు హర్షం

సుభాష్‌నగర్,జూన్ 9(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో వివేక్ వెంకటస్వామికి చోటు కల్పించడంపై మాలమహానాడు జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు దేవిదాస్, వినయ్‌కు మార్‌లు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని మాలమహానాడుకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రివర్గంలో చోటు కల్పిం చిన రాహుల్‌గాంధీకి కాంగ్రెస్‌జాతీయ అధ్యక్షుడు ఖర్గే, సీఎంరేవంత్‌రెడ్డికి కృత జ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల నాగరాజు, ఎల్లయ్య, చంద్రకాంత్ ఉన్నారు.

నైట్ వాచ్‌మెన్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి):నగరంలోని ఖిల్లా పాఠశాలలో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో తాత్కాలిక పద్ధతిలో నైట్ వాచ్‌మెన్‌గా పని చేసేందుకు దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ రాజమణి ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి పాసై ఉన్న వారు తమ బయోడెటా, విద్యార్హత పత్రాలు, ఆధార్‌కార్డుతో ఈనెల 13లోగా ఖిల్లా పాఠశా లలో దరఖాస్తులు అందజేయాలన్నారు.10వ తరగతి మా ర్కుల ఆధారంగా ఎంపిక చేయడం జరు గుతుందని ఇతర వివరాలకు 9948716468 నెంబర్‌ను సంప్రదిం చాలన్నారు.

యానంపల్లిలో సంత ప్రారంభం

డిచ్‌పల్లి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని యానంపల్లి గ్రామంలో వారంతపు సంతను సోమవారం గ్రామ వీడీసీ మరియు డిచ్‌పల్లి సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్‌లు కలిసి వారంతపు సంతను ప్రారంభించారు.ఈ సంతను ప్రారంభించినట్లు వీడీసీ సభ్యులు నరహరి,గంగాధర్, గంగారాజం, రమేశ్‌గౌడ్, రాములు తెలిపారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు సుద్దపల్లి గురుకుల విద్యార్థి ఎంపిక

డిచ్‌పల్లి,జూన్ 9(ఆంధ్రజ్యోతి):మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకు పాఠశాల విద్యార్థి శైలు జాతీయస్థాయి హ్యాండ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నళిని తెలిపారు. ఈ నెలలో 4వ తేది నుం చి 6వరకు నల్గొండలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి బీహార్‌లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థిని శైలు ఎంపికైందని ప్రిన్సిపాల్ తెలిపారు.